


ఏపీ సీఎంతో మందకృష్ణ మాదిగ

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

నియోజకవర్గంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తాను




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 153 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 31 మే 2025


## కాళేశ్వరంపై

# మరోమారు కుట్రలు



●ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ ●కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం ●కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ ●ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం ●పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్,30(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి.

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు

# గట్టిగా బుద్ధి చెప్పాం

- *మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం*
- *భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు*
- *కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన*



**శ్రీనగర్,30(పిసిడబ్ల్యూ న్యూస్):** పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత దళాల సామర్థ్యం అభినంద నీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై

వివరాలు 2లో



## తెలంగాణలో రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే మూడ్రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజులు ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని హెచ్చరించింది.

## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

☛కమిషన్ ముందు చర్చించే అంశాలపై కెసిఆర్ చర్చలు
☛హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్



**గజ్వేల్,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు– చేసిందని కేసీఆర్ ఆరోప ణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచార ణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పట ివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ

వివరాలు 2లో

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా..?

☛ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా ☛పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా ☛రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన ☛పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం ☛కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు☛మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,30(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో

వివరాలు 2లో

## బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల

# కోట్ల పెట్టుబడులు

☛లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
☛కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
☛తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం




**హైదరాబాద్,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు– తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ–ఎస్ ఐపాస్‌తో పెట్టు–బడులను

వివరాలు 2లో



## క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

- పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ

## ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం



## ఆ దయ్యాలు ఎవరో

# కవితే చెప్పాలి

☛ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి
☛బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు
☛మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మె ల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ– కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత

వివరాలు 2లో

# టైరు పేలి బస్సు దగ్ధం

**సూర్యాపేట,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం సమీపంలోని సూర్యాపేట–ఖమ్మం జాతీయ రహదారిపై బస్సు దగ్ధమైంది ఖమ్మం వెళ్తుండగా ప్రైవేటు–ట్రావెల్స్ బస్సు టైరు పేలి మంటలు చెలరేగాయి. అనంతరం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో డ్రైవర్ ఒకరే ఉండటం, బస్సు నుంచి దూకేయడంతో ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

### - సుప్రీం ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ,30 (పిసిడబ్ల్యూ న్యూస్):**నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విషయంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్‌ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్‌ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది.అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్‌ఈబీ వినిపించిన వాదనను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది.

# మరోమారు మానవత్వం చాటుకున్న సీతక్క

**హైదరాబాద్,30 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో మంత్రి సీతక్క ఎప్పుడు ముందు ఉంటుంది. తన మంత్రి అనే విషయం మర్చిపోయి, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటుంది. పంజాగుట్ట ÷–లఫైఓవర్‌పై ఓ వాహనదారుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. ఇదే సమయంలో అటువైపు వెళ్తున్న మంత్రి సీతక్క వెంటనే కాన్వాయ్‌ను ఆపివేసింది. వాహనం దిగి ఫిట్స్ వచ్చిన వ్యక్తి వద్దకు వెళ్లి చేతిలో తాళం చెవిని పెట్టారు. ఫిట్స్ వచ్చిన వ్యక్తి తేరుకునే వరకు అక్కడే ఉండి పర్యవేక్షించారు. అతడు తేరుకున్న తర్వాత ధైర్యం చెప్పి ఆస్పత్రికి పంపించిన తర్వాత అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. మంత్రి సీతక్క స్పందించిన తీరుపై పలువురు అభినందించారు.

# హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

### - 150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేత

**హైదరాబాద్,30 (పిసిడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల ఆశ చూపి వందల మందిని బురిడీ కొట్టించింది ఓ సంస్థ. కష్టమర్లకు అధిక లాభాల ఆశ చూపి ఏకంగా 150 కోట్లు– కాజేసి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, చింతల్ లో ఈ ఘరానా మోసం బయటపడింది. పెంగ్విన్ సెక్యూరిటీ– అనే సంస్థ పేరిట బాండ్ ల రూపంలో కష్టమర్లను మోసం చేసింది. ఇన్వెస్ట్ చేసిన రూపాయలకు అధిక వడ్డీతో ఇస్తామని ఆశ చూపించి 1500మంది కష్టమర్ల నుంచి దాదాపు రూ. 150 కోట్లు కొల్లగొట్టిరాత్రికి రాత్రే బిచానా ఎత్తేశారు కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని గ్రహించిన బాధితులు కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం

**హైదరాబాద్,30 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఎసి కంప్రెసర్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన హైదరాబాద్‌లోని మధురానగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. మధురానగర్‌లోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో ఎసి కంప్రెసర్ పేలిపోయింది. జి ప్లస్ 5 బిల్డింగ్ రెండో అంతస్థులోని ఎసి కంప్రెసర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అపార్ట్‌మెంట్ ప్రాంతంలో పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్– పాక్ అంశంపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్–పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసా గుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినం గా జవాబిస్తామని హెచరించారు.ఇటీవల చేపట్టి న సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వా త తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్‌ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్‌ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంత కాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్‌ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు–వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్‌ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ–వల పాకిస్థాన్ జరిపిన దాడు ల సందర్భంగా నష్టపోయిన కుటు–ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రా లు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించ కుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్‌ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ–వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# బిఆర్‌ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు–బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ–కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు–బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మర్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు–సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు– ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు– నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు– వివరించారు.

# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్‌ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ– కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీ–ఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనసులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

### ● పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ



**పాట్నా,30 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డులు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ– ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. వరుసగా జరిగిన ఏడు మ్యాచ్‌ల్లో మెరుపులు సృష్టించాడు. 36 సగటు–తో 252 పరుగులు, 206.55 స్ట్రయిక్ రేట్‌తో యశస్వి జైస్వాల్‌తో బలమైన ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈక్రమంలో ప్రధాని మోడీ సూర్యవంశీని అభినందించారు. మంచి భవిష్యత్ ఉందని, ఇలాగే ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# జూన్ 1న గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**• విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదివేందుకు గోపా కృషి చేస్తుంది**

**• గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

**హనుమకొండ, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** గౌడ కుటుంబంలో పుట్టిన నిరుపేద విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదివేందుకు గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) కృషి చేస్తుందని, అందులో భాగంగానే జూన్ 1న గోపా హన్మకొండ, వరంగల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ అవార్డులను ఇవ్వనున్నట్లు గోపా హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు, గౌడ ప్రతిభా పురస్కారాల ప్రోగ్రాం కన్వీనర్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎంతో ఆశయంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలనే తపన ఉండి, కడు పేదరికంలో చదవలేని స్థితిలో ఉన్న విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలనే సంకల్పంతో గత 15 సంవత్సరాల నుండి గోపా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న గౌడ విద్యార్థినీ, విద్యార్థులను 10వ తరగతిలో 600 మార్కులకు గాను 550 మార్కుల పైన ఇంటర్మీడియట్ లో 1000 మార్కులకు గాను 950 మార్కుల పైన వచ్చిన విద్యార్థులను గుర్తించి, వారిని పై చదువులకు పోవడానికి అన్ని రకాలుగా ప్రోత్సహించడానికి గౌడ విద్యార్థుల ప్రతిభా పురస్కార్ అవార్డులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే జూన్ 1న ఆదివారం ఉదయం 10 గంటలకు హన్మకొండ లోని హంటర్ రోడ్ లో గల గౌడ హాస్టల్ భవనం నందు గౌడ ప్రతిభ పురస్కార్ అవార్డులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కె.ఆర్ నాగరాజు, గోపా రాష్ట్ర, వరంగల్ ఉమ్మడి జిల్లా బాధ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గౌడ విద్యార్థినీ, విద్యార్థులు, గౌడ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.



# నియోజకవర్గంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తాను

**• కళాశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రిన్సిపల్, అధ్యాపకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే • స్టేషన్ ఘనపూర్ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది • 2025 - 26 విద్యా సంవత్సరం నుండి డిగ్రీ కళాశాల తరగతుల నిర్వహణ ప్రారంభం • వచ్చే ఏడాది విద్యార్థులకు శాశ్వత డిగ్రీ కళాశాల భవనం • డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి**

**• ఎమ్మెల్యే కడియం శ్రీహరి**







**హనుమకొండ, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అందులో భాగంగానే.. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ తరగతులు ప్రారంభించుకోబోతున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలియజేశారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలికంగా డిగ్రీ కళాశాల తరగతుల నిర్వహణ నేపథ్యంలో కళాశాలలో విద్యార్థులకు కనీస వసతుల ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కళాశాలలో ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన ఎమ్మెల్యే కళాశాల ప్రిన్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని అన్నారు. మార్చి నెలలో రూ. 8 కోట్ల 4 లక్షల 59 వేల రూపాయలతో నూతన డిగ్రీ కళాశాల మంజూరు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. డిగ్రీ కళాశాలకు అవసరమైన 18 మంది అధ్యాపకులు, 8 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ఏర్పాటుకు మంజూరు రావడం జరిగిందన్నారు. %దీూ, బీజీఎవ జకీఎజూబ్వతీ, దీూజ జకీఎజూబ్వతీ, వీూజ, ద్గీజ శ్రీఅటవ ఎఱఅవఅషవం, జకీఎజూబ్వతీ% కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. మొత్తం 240 సీట్ల అడ్మిషన్ల కొరకు విద్యార్థులు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందుతారని తెలిపారు. నూతన డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు. ఉపాధ్యాయులు అకింత అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని, ప్రభుత్వ విద్యాలయాలు దయనీయ స్థితికి చేరకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వెంటనే టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్స్, ఫర్నిచర్, డిజిటల్ బోర్డు, త్రాగునీరు సౌకర్యాలతో పాటు పరిసరాలను శుభ్రం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.వచ్చే ఏడాది కల్లా శాశ్వత డిగ్రీ కళాశాల భవనం విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. అందుకు సంబంధించి త్వరలోనే టెండర్ పిలవడం జరుగుతుందన్నారు. విద్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హెచ్చరించారు. కమిట్మెంట్ తో పని చేసే వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రభుత్వ విద్యాలయాల్లో హాజరు శాతం పెరుగుతుందన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని ప్రాథమిక పాఠశాల నుండి డిగ్రీ కళాశాల వరకు ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులంతా కలిసి డ్రైవ్ చేపట్టి మౌలిక వసతులతో పాటు మంచి ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. నియోజకవర్గం లోని విద్యాలయాల్లో మౌలిక వసతుల ఏర్పాటు కోసం 10 కోట్ల వరకు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, డి ఈ, ఆర్డీవో, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులపై మోడీ ప్రభుత్వం నియంతృత్వ దాడులను ఆపాలి

**• కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను చంపే పద్ధతి దారుణం**

**• మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతియుత వాతావరణం నెలకొల్పాలి**

**• ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**• ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా నిరసన**




**నర్సంపేట మే 30, (పీసీడబ్ల్యూ న్యూస్):** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే ఆదివాసి మావోయిస్టులపై ఏకపక్ష దాడులని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజాస్వామ్యంపై ఎంత మాత్రం గౌరవమున్నా తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలోని అంగడి సెంటర్ లో గల ఓంకార్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలను ప్రజల ప్రాణాలను రక్షించాల్సింది పోయి నియంతృత్వ విధానాలతో పాలన కొనసాగిస్తూ కగార్ ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను ఏరివేస్తామని ఏకపక్ష దాడులకు పాల్పడుతూ ఆదివాసి గిరిజనులపై కాల్పులు జరుపుతూ వందలాది మంది ప్రాణాలను బలికొంటున్నారని ఇది అత్యంత దుర్మార్గమన్నారు. ఒకవైపు మావోయిస్టులు శాంతియుత చర్చలకు సిద్ధమని బహిరంగంగా ప్రకటించిన ఎంత మాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా ఆదివాసిగూడలపై కాల్పులకు పూనుకోవడం సమంజసం కాదన్నారు. మావోయిస్టులను అత్యంత పాశవికంగా చంపివేసి కనీసం శవాలను సైతం కుటుంబ సభ్యులు ఇవ్వకుండా మనోవేదన గురి చేయడం మోడీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. శత్రుదేశమైన పాకిస్తాన్ తో చర్చలకు సిద్ధమని ప్రకటించిన మోడీ మనదేశ పౌరులు తమకు నచ్చిన విధానంతో పోరాడుతుంటే వారిని ప్రజాస్వామ్య పద్ధతిలో మార్చుకోవాల్సింది పోయి అందుకు విరుద్ధంగా అధికారం ఉందనే అహంతో మానవత్వాన్ని మంట కలపడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణమే మావోయిస్టులతో చర్చలు జరిపి కాల్పులను ఏకపక్ష దాడులను విరమించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని లేకపోతే మోడీ పాలనకు వ్యతిరేకంగా వామపక్ష సామాజిక శక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ యూపీఎంఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంభ బాబూరావు సీనియర్ నాయకులు నాగెల్లి కొంరయ్య జిల్లా డివిజన్ నాయకులు సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం కలకొట్ల యాదగిరి బుడిమె సురేందర్ పెద్దారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ సీఎంతో మందకృష్ణ మాదిగ భేటీ

**హనుమకొండ, మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. సామాజిక న్యాయం కోసం మందకృష్ణ చేస్తున్న కృషిని సీఎం ప్రశంసించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విషయాలను ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణకు పద్మశ్రీ పురస్కారం దక్కడంపై చంద్రబాబు నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం ఢిల్లీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే.

## ఇంజనీరింగ్ విద్యార్థులపై ఫీజు బారం మోపే ఆలోచన విరమించుకోవాలి

**• పిడియస్‌యూ రాష్ట్ర కమిటీ డిమాండ్.**

**• ఉన్నత విద్యా మండలి కార్యాలయం పిడియస్‌యూ నిరసన • ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి వినతి పత్రం**



**హైదరాబాద్,మే30(పీసీడబ్ల్యూ న్యూస్):** పిడియస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కర్నగణేష్, వెంకటేష్, రాష్ట్ర నాయకులు నాగరాజు, అంగిడి కుమార్, అశూర్, హరీష్ పి డి యస్ యూ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా నాయకులు నవీన్, సాయి ప్రశాంత్,అనిల్,పవన్, చెన్నకేశవులు,అభిరామ్, రామ్ రెడ్డి శ్రీనివాస్, రత్న శేఖర్, అశ్విని,ఝాన్సీ, క్లారా తదితరులు పాల్గొన్నారు.కాంపాటి పృథ్వి రాష్ట్ర అధ్యక్షులు ఎస్ అనిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

## అడిషనల్ డీసీపీగా భాధ్యతలు చేపట్టిన రాయల ప్రభాకర్ రావు

**హనుమకొండ, మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ విభాగం అదనపు డీసీపీగా రాయల ప్రభాకర్ రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను కలుసుకొని మొక్కను అందజేశారు.ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ పనిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీ పై వచ్చిన ప్రభాకర్ రావు గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏసీపీ గా పనిచేయడం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లో వివిధ హోదాల్లో సమర్ధవంతంగా పనిచేశారు.





# హుజూరాబాద్‌లో విషాదం

**- ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి**

**హుజూరాబాద్,మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన 20 ఏళ్ల యువకుడు గాజె ఆంజీ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ విషాదకరమైన ఘటన నిన్న (గురువారం) సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, ఆంజీ తన సైకిల్ మోటార్ (AP-15-AE-9644) పై హుజూరాబాద్ వారసంతకు వెళ్లి నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసుకొని తిరిగి ధర్మరాజుపల్లికి బయలుదేరాడు. పెద్దపాపయ్యపల్లి శివారు లోని కాకతీయ పెద్ద కాలువ సమీపంలోకి రాగానే, వెనుక నుండి వేగంగా వస్తున్న జాన్ డీర్ ట్రాక్టర్ (AP-15-BB-7694) డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ఆంజీ సైకిల్ మోటార్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆంజీ సైకిల్ మోటార్‌పై నుండి కిందపడిపోగా, ట్రాక్టర్ అదే సైకిల్ మోటార్‌పై వెళ్లడంతో ఆంజీ తలకు బలమైన గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, 108 అంబులెన్స్ ద్వారా ఆంజీని హుజూరాబాద్ సివిల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆంజీ మృతి చెందాడు. ఈ ఘటనపై ఆంజీ తండ్రి గాజె రాజు ఫిర్యాదు మేరకు హుజూరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

# రహదారుల నాణ్యతలో రాజీ పడవద్దు

**- పటాన్చెరు డివిజన్లో చేపడుతున్న రహదారుల నిర్మాణ పనుల పరిశీలన**

**- కాంట్రాక్టర్లకు సూచించిన ఎమ్మెల్యే గూడెం**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పఠాన్ చెరువు జిహెచ్ఎంసి పరిధిలోని కాలనీలలో చేపడుతున్న రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో కోటి 55 లక్షల రూపాయలతో చేపడుతున్న సిసి మరియు బి టి రోడ్డు నిర్మాణం పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. రోడ్ల నిర్మాణ సమయంలో నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రమాణాలకు భిన్నంగా రోడ్డు నిర్మాణం జరిగితే సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకునే రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ శివకుమార్‌లు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరం

**• పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం**



**హన్మకొండ, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరంగా మారిందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. నేడు హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట టౌన్ 2వ వార్డుకి చెందిన వడ్లకొండ సాయి చరణ్ లివర్ సమస్యతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి 45 లక్షల ఖర్చు చేసిన కూడా మృతి చెందగా.., ఆ సమాచారం తెలియగానే ఎమ్మెల్యే నాగరాజు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో మొదటి సారిగా గొప్ప ఆలోచనతో ఏకంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 6 లక్షల రూపాయల మంజూరు చేయగా.., శుక్రవారం ఆ చెక్కును లబ్ధిదారునికి ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే నాగరాజుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, కిషోర్, టౌన్ మాజీ కౌన్సిలర్లు సమ్మెట్ట సుధీర్, మంచాల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ప్రారంభం కానున్న 3 సబ్ స్టేషన్లు

- వేసవిలో ప్రజలకు కోతల్లేని నాణ్యమైన విద్యుత్తు అందించాం
- వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ పంపిణీ
- టెండర్ దశలో మరో నాలుగు సబ్ స్టేషన్లు.
- ఐలాపూర్‌లో 100 కోట్లతో 220/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి కసరత్తు.
- పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్ల నిర్మాణాలు చేపడుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని డిఈలు, ఏడిఈలతో విద్యుత్ సరఫరా, పంపిణీ అంశాల పైన ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించామని తెలిపారు. ఇందుకు సహకరించిన అధికారులను ఆయన అభినందించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇనుప స్తంభాలు వెంటనే తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు వేలాడే పరిస్థితిలో ఉంటే నూతన తీగలు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతనంగా రామచంద్రాపురం, అమీన్పూర్ గోశాల, చక్రపురి కాలనీల పరిధిలో 15 కోట్ల రూపాయలతో 33/11 కెవి సామర్థ్యంతో సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, అతి త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు పటాన్చెరు మండలం పోచారం, సింఫనీ కాలనీ, రామేశ్వరం బండ, గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం పరిధిలో 33/11 కెవి సబ్ స్టేషన్ల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. తెల్లాపూర్ పరిధిలో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ దశలో ఉందని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో భవిష్యత్తు అవసరాల కోసం. ఐలాపూర్ పరిధిలో 100 కోట్ల రూపాయలతో 220/33 కెవి సబ్ స్టేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టులో భాగంగా రామచంద్రపురం, భారతీ నగర్, పటాన్చెరు డివిజన్లో పరిధిలో అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు కోసం సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ సమావేశంలో డి ఈ భాస్కరరావు, ఏ డి ఈ లు సంజీవ్, దుర్గా ప్రసాద్, తులసి రామ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం రూ. 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

**• యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు**



**హనుమకొండ, మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గానికి రూ. 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడానికి ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కృషి చేశారని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు అన్నారు. వర్ధన్నపేట మండలం కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్లతో అత్యాధునిక సదుపాయాలతో కూడిన స్కూళ్లను మన కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం గర్వకారణం అన్నారు. గత ప్రభుత్వాలు నియోజకవర్గ అభివృద్ధి పట్ల విద్యారంగ అభివృద్ధి పట్ల పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ స్టాండర్స్ తో అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నతమైన నాణ్యమైన విద్యను అందించాలని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు శాసనసభ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది అందులో భాగంగానే రాష్ట్రంలో 58 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు మంజూరు కాగా అందులో భాగంగానే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవతో వర్ధన్నపేట నియోజకవర్గం కూడా రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం జరిగిందని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మరియు అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రైవేట్ విద్యా రంగంలోనే కాదు దేశంలో కూడా ఎక్కడ లేవని తెలిపారు.

# లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కురవి,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి ఇంటా అభివృద్ధి చేకూరేలా ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులకు నాంది పలుకుతున్నాయని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ తెలిపారు. కురవి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు అత్యవసర ఆర్థిక సహాయం అందించారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద పలువురు లబ్ధిదారులకు గృహ నిర్మాణ పట్టాలు అందించగా, రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువతకు ఉపాధి అవకాశాల బాటలో దారి చూపించారు. ఈ కార్యక్రమానికి జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కాంగ్రెస్ నేతలు, యువ కాంగ్రెస్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, బి ఎల్ ఏలు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. నాయకులు ప్రజలతో మమేకమవుతూ, వారి అనుభూతులు పంచుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఏంఎల్ఏ డాక్టర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పల్లె ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. పేదల ఆశలు తీరేలా, వృద్ధుల గౌరవాన్ని కాపాడేలా, యువత భవిష్యత్తును నిర్మించేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజలతో పాటు ఉందని చెప్పారు. ఇది తమ సేవా యాత్రలో మరో మైలురాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు, గ్రామస్తులు డాక్టర్ రామచంద్రు నాయక్‌కు కృతజ్ఞతలు తెలియజేసి, అందిన సహాయం తమ జీవితాల్లో వెలుగులు నింపిందని భావోద్వేగంతో తెలిపారు.

# రాష్ట్రపతి అవార్డు గుండేటి యోగేశ్వర్‌కు సన్మానం...



**కరీంనగర్,మే30(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పర్యావరణవేత్త, అంతర్జాతీయ జీవవైద్య సదస్సు అవార్డు గ్రహీత,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం(నీరు చెట్టు నేల) వాల్టా ఆక్ట్ అథారిటీ రాష్ట్ర సభ్యుడు గుండేటి యోగేశ్వర్ ను సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ గద్దె రవికుమార్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు బూట్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్, బూట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గుండెటి యోగేశ్వర్ కవి, రచయిత, వ్యాఖ్యాత, బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రకృతి ప్రేమికుడు రచయిత కవిగా అమూల్యమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వారి ప్రతిభను భారత ప్రభుత్వం గుర్తించి అప్పటి మాజీ రాష్ట్రపతి రాంనాథ్ గోవింద్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారనీ గుర్తు చేశారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ను తాము కలవడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా చిరు సత్కారం చేయడం మర్చిపోలేని అనుభూతి కలిగించిందని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆయన ప్రజలకు మరింత సేవలు అందించి గొప్ప పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.



# మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కరీముల్లాషా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన పార్టీ నాయకులు...

**కరీంనగర్ టౌన్, మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** ఐటీ ఇండస్ట్రియల్ మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని కరీముల్లాషా దర్గాలో పూల చాదర్ ప్రధానం చేసి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది, ప్రేయర్ (దుఆ) లో శ్రీధర్ బాబు అరురారోగ్యలతో చల్లగా ఉండాలని ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు చెప్పటాలని రాష్టాన్ని ఇంకా అభివృద్ధి బాటలో తీసుకెళ్లాలని ప్రార్ధనలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలొ సుడా, సిటీ కాంగ్రెస్ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ శ్రవణ్ నాయక్, ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య, జిల్లా నగర కాంగ్రెస్ మరియూ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్, ఎండీ కలిమోద్దీన్, లేయీఖ్ ఖాద్రీ, సయ్యద్ కమరోద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, కరీం, మతీన్, ఆరిఫ్, ఖాజా ఖాన్, జమీల్‌ఉద్దీన్, హనీఫ్, షాకీర్, దిలీప్, గణపతి, ఆమెర్, కీర్తీ కుమార్, సలీం, మేరాజ్, అజీం, నజీర్, కిషన్, అబ్దుల్ బారి తదితరులు పాల్గొన్నారు



# టిజెఎఫ్ రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

**• తెలంగాణ కోసం పోరాడిన ప్రతి జర్నలిస్ట్ ఆహ్వానితులే • టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**






**ఖమ్మం, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001, మే 31న అల్లం నారాయణ సార్ సారధ్యంలో 'తెలంగాణ జర్నలిస్టుల ఫోరం'గా ఏర్పడి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని 2001 నుండి 2014 వరకు అనేక పోలీస్ కేసులు, లాఠీ దెబ్బలు, జైలు పాలైనప్పటికీ పోరాటం ఆపకుండా తెలంగాణను సాదించుకున్నాం అన్నారు. తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టు సంఘంగా టీజేఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో హైదరాబాదులో శనివారం జరిగే టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి జర్నలిస్టులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీజేఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టు సంఘంగా టీజేఎఫ్ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. టిజేఎఫ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్ గా అల్లం నారాయణ సార్ సారధ్యంలో తెలంగాణ జర్నలిస్టులకు నలభై కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, మరణించిన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం, భార్యలకు పెన్షన్, చదువుకునే పిల్లలకు ఆర్థిక సాయం ఇలా జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. అనంతరం జర్నలిస్టులు రజతోత్సవ సభలను జయప్రదం చేయాలని ఖమ్మం పట్టణంలో ప్రెస్ క్లబ్ నుండి పాత బస్టాండ్, జడ్పీ సెంటర్, బైపాస్ రోడ్డు, డిఆర్డీఏ, బస్ డిపో మీదుగా మయూరి సెంటర్లోని అమరవీరుల స్థూపం వరకు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. రేపు హైదరాబాద్ లో జరిగే రజతోత్సవ వేడుకలకు ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నుండి ఉదయం 6 గంటలకు బస్సులు బయలుదేరును. జర్నలిస్టులు సమయపాలన పాటించి రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, జిల్లా నాయకులు విజేత, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, అమరవరపు కోటేశ్వరరావు, కాపర్తి నరేందర్, టీఎస్ చక్రవర్తి, శ్రీధర్ శర్మ, తిరుపతిరావు, ఉత్కంఠం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షకార్యదర్శులు యలమందల జగదీష్, కరీషా అశోక్, పాశం వెంకటేశ్వర్లు, హుస్సేన్, కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, మూల జీవన్ రెడ్డి, మోహన్, కిరణ్, సాయి, ఏబీఎన్ సాయి, పానకాలరావు, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్, వెంకట కృష్ణారావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, సునీల్, యాదగిరి, గిరి, వెంపటి నాయుడు, పెంటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**• పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి**

**• పరీక్షా కేంద్రంలోనికి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్స్ క్యాలిక్యులేటర్ తదితర వస్తువులను అనుమతించబడవు • అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి**



**మహబూబాబాద్ జిల్లా, మే30(పిసిడబ్ల్యూ న్యూస్):** పదవ తరగతి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు, అదనపు కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహబూబాబాద్ పట్టణం జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు లో పరీక్షా కేంద్రం కలదని, జూన్ 03 తేదీ నుండి 13 వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షా కేంద్రంలోనికి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్స్ క్యాలిక్యులేటర్ తదితర వస్తువులను అనుమతించబడవని తెలిపారు.పరీక్ష జరుగు సమయంలో ఆ ప్రాంతంలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని, 144 సెక్షన్ విధించడం జరుగుతుందన్నారు, పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ సిబ్బంది సానిటేషన్ చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ఏసిజి శ్రీరాములు,రూరల్ సీఐ, స్థానిక తాహసిల్దార్ ఆర్టీసీ డిఎం శివప్రసాద్, పోస్ట్ ఆఫీస్ సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాదశ (15వ) వార్షికమహోత్సవ వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం...

**• వేడుకలకు రానున్న హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి**

**• పాల్గొననున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**






**కరీంనగర్,మే30(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం పంచాదశ (15వ) వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైంది. తేదీ : 17 /6 /2010న శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాసరస్వతి, శ్రీ మహాలక్ష్మీ, నవగ్రహ సహిత అనంత నాగేంద్ర స్వామి వార్ల ప్రతిష్టాపన శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారిచే జరగగా , శ్రీ మహాశక్తి దేవాలయం నేడు ఒక పుణ్యక్షేత్రంగా, భక్తుల పాలిట కొంగుబంగారంగా మారింది. ఆలయ నిర్వాహకులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలతో దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. దేవాలయంలో జరిగే ప్రతి వేడుకకు, కార్యక్రమాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే ఏకైక దివ్య క్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం ప్రసిద్ధికెక్కింది. ప్రధానంగా ముగ్గురమ్మలు కొలువుదీరిన ఇక్కడి దేవాలయం మహిమాన్విత క్షేత్రమైంది. విజయానికి ప్రతిరూపంగా నిలిచే శ్రీ మహా దుర్గా అమ్మవారు, భోగభాగ్యాలు , సకల సిరిసంపదలు అందించే శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , జ్ఞానానికి విద్యకు ప్రధానిగా నిలిచే శ్రీ మహా సరస్వతి అమ్మవారు ఒకే చోట కొలువుదీరిన దివ్య క్షేత్రం గా శ్రీ మహాశక్తి దేవాలయము సమస్త భక్తజనుల నీరాజనాలను అందుకుంటుంది. నిష్టతో కొలిచిన భక్తులకు ఇక్కడి అమ్మవార్లు కొంగుబంగారంగా నిలిచారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో ఏం మహోత్సవం చేసిన కన్నుల పండగ అంగరంగ వైభవంగా నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత అని చెప్పుకోవచ్చు. ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. అమ్మవారి దీక్ష స్వీకరణకు, వేలాది భవాని దీక్షాపరులకు శ్రీ మహాశక్తి దేవాలయం సెంటిమెంట్ గా మారింది. ప్రతి ఏటా దీక్షపరులతో, భక్తజనుల కోలాహలం మధ్య శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. అలాగే చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి, చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా ఇక్కడి శ్రీ మహాసరస్వతి అమ్మవారు ప్రసిద్ధి గావించింది. హైందవ పర్వదిన వేడుకలన్నీ శ్రీ మహాశక్తి దేవాలయంలో ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా శ్రీ మహాశక్తి దేవాలయంలో విజయదశమి , శివరాత్రి, వసంత పంచమి, శ్రీరామ నవమి, నాగ పంచమి నాగ చవితి, ఉగాది, దీపావళి, వినాయక నవరాత్రులు, శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల తో పాటు ఇతర పర్వదినాలన్నీ ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. అలాగే ప్రతి నెల సంకష్ట హర చతుర్థి, లక్ష్మీ గణపతి హోమం, చండీ హోమ కార్యక్రమాలు ను ఘనంగా నిర్వహించి, అన్న ప్రసాద వితరణ చేపడుతున్నారు. అలాగే కార్తీక మాసంలో సామూహిక సత్యనారాయణ వ్రతం, శ్రావణమాసంలో ప్రతి శుక్రవారం కుంకుమార్చనలు, ఒడి బియ్యం సమర్పణ, వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో జూన్ 1వ తేదీ ఆదివారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ (15 వ) వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. **కార్యక్రమముల వివరములు:** ఉదయం 4 .30గంటలకు శ్రీలక్ష్మీ గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు జగద్గురువుల కరకములచే పంచామృతాభిషేకం. ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్య హవచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతో భద్ర మండలం, లక్ష్మీ గణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం, జగద్గురువుల అనుగ్రహ భాషణం, అనంతరం అన్న ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. శ్రీమహాదుర్గ, శ్రీమహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల పంచాదశ (15 వ) వార్షికోత్సవ వేడుకలకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. వార్షికోత్సవ మహోత్సవ వేడుకలకు అశేష సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా దేవాలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలకు సమస్త హిందూ బంధువులందరూ పాల్గొని అమ్మవార్లకు కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు



# తొర్రురులో ఉచిత వైద్య శిబిరం

**- జూన్ 1న వైద్య సేవల మేళా ఏర్పాటు**

**- శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు**

**తొర్రూరు ప్రతినిధి, మే 30(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ పాఠశాల ఆవరణలో జూన్ 1వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరైశిబిరాన్ని ప్రారంభించనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హెచ్ ఆర్ జె ఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్, అజార హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించబడుతుంది. వైద్య శిబిరంలో సీనియర్ వైద్యులు వివిధ భాగాల్లో సేవలు అందించనున్నారు. జనరల్ మెడిసిన్ షుగర్ బిపి ఈ సి జి థైరాడ్ పరీక్షలు గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు పిల్లల వైద్య కంటి పరీక్షలు మరియు కళ్ల ద్దాలు పంపిణీ శర్మ నరాల సంబంధిత చికిత్సలు క్యాన్సర్ స్కాని ంగ్ వంట సేవలు అందుబాటులో ఉంటాయి అలాగే అవసర మైన మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకునే వారు సకాలంలో పాఠశాల ప్రాగణానికి వచ్చి వైద్యులకు సహకరించాలని వారు కోరుతున్నారు. పూర్తి వివరాల కొరకు క్రింది నంబర్లకు సంప్రదించవచ్చు అని తెలిపారు 80969 82081, 93910 09739.

# ప్రజా ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరికీ న్యాయం

**- వరంగల్‌లో ప్రజా సమస్యలు పరిష్కరించిన మంత్రి**



**హనుమకొండ, మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం ఆమె హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వివిధ వర్గాల ప్రజలు హనుమకొండలోని తమ నివాసానికి చేరుకొని సమస్యలు మంత్రి సురేఖకి విన్నవించారు. ప్రతి సమస్య వింటూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ మంత్రి సురేఖ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల సంక్షేమం అభివృద్ధిలకు తెలిపారు. ప్రాధాన్యత ఇస్తూ పాలన పాలన సాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల ముందుకు సాగుతున్నాయని తెలిపారు.



# గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణమ్మా....

**● మేము గురుకుల పాఠశాలకు వెళ్ళేది చదువుకోవడానికా.. ?**

**● లేదా దొడ్లు కడగటానికా .....?**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మా డబ్బు సబ్ కాంపోనెంట్ ప్లాన్ కింద సంవత్సరానికి అక్షరాలా ఇరవై వేల కోట్లు ప్రభుత్వం బడ్జెట్ లో పెడుతోంది.ఆ డబ్బు తోనే మా పిల్లలకు సౌకర్యాలు కల్పించాలి.మీ తాత ముత్తాతల సొమ్ము మేమేమీ అడగటం లేదమ్మ. అన్నిటికన్నా క్షమించరాని తప్పు మా పిల్లలను చులకనగా మాట్లాడటం.మా పిల్లల పట్ల చులకనగా ప్రవర్తించడం.అందుకు గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి భేషరతుగా క్షమాపణ చెప్పి తీరాలి.ఈ అధికారి అణగారిన వర్గాలపట్ల సానుభూతితో ఉంటారా? అణగారిన వర్గాల పట్ల మీకు కనీస అవగాహన ఉందా..?అసలు మీరు ప్రభుత్వానికి అధికార...లేదా ప్రజలకు అధికార.ప్రజల అభిష్టానికి అనుగుణంగా మీ నిర్ణయాలు ఉండాలి అంతే కానీ ప్రభుత్వానికి అనుకూలంగా కాదు.మీకు తగని శాఖలో మీరు ఉన్నారు. కావున మీకు మీరుగా ఆ పదవి నుండి స్వచ్ఛంగా తప్పుకోవాలి లేదంటే తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ తరుపున గురుకులాల తల్లిదండ్రులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేయక తప్పదని ఆ సంఘం అధికార ప్రతినిధి అంబాల కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## అమ్మాపురంలో రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి

**- రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు**





**తొర్రూరు ప్రతినిధి,మే 30(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని అమ్మాపురం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న నిర్వాహకులు రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మైబాద్ జిల్లాలోని తొర్రూరు నరసింహుల పేట దంతాలపల్లి మండలాల్లో పర్యటించారు. గత సంవత్సరం కన్నా ఐదు రేట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం కొనుగోళ్లపై నిమగ్నం అయి ఉన్నారని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని కోరారు ధాన్యం కేంద్రాల్లో తార్పాలి అన్ని సంచులు ప్యాడి క్లీనర్స్ అందు బాటులో ఉంచుకోవాలని అన్నారు ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు వారి వెంట పౌరసరఫరా శాఖ అధికారి ప్రేమ్ కుమార్ డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి సంబంధించిన ఇబ్బంది ఉన్నారు.



# చివరి శ్వాస వరకు చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తాను: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**● అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తాం**



**గంగాధర, మే 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలంలో పేదవారి సొంత ఇంటి కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలో 99 శాతం మందికి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది.రూ. 43 కోట్లతో నారాయణపూర్ రిజర్వాయర్ పెండింగ్ పనులు పూర్తి చేస్తాము. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంగంగాధర మండలంలోని 33 గ్రామాలకు చెందిన 721 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతితో కలిసి మంజూరి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది.ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, ఒక్క గంగాధర మండలంలోనే 721 మంది అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాము.721 మందికే కాదు, చొప్పదండి నియోజకవర్గం లోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయడానికి కృషి చేస్తాము.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందజేశారు.రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తాము.సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎవరైనా మామూలు అడిగితే మా దృష్టికి తీసుకురండి, లేదా పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయండి. సంక్షేమ పథకాలు అందించడంలో అవినీతికి తావు లేదు.మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.జ్యోతి పథకంతో 200 మీట్ల వరకు ఉచిత విద్యుత్ను అందజేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెట్టింది. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం 44 కిలోల వరకు తూకం వేసి రైతులను నిండా ముంచింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.గంగాధర మండలంలో 2018 లో బిఆర్ఎస్ ప్రభుత్వం 2483 మంది రైతులకు రూ.17 కోట్ల 82 లక్షల రుణమాఫీ చేస్తే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 5744 మంది రైతులకు రూ. 48 కోట్ల రుణమాఫీ చేసింది. బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు రుణమాఫీ కాలేదని ప్రజలను మభ్యపెడుతున్నారు. 20 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న నారాయణపూర్ రిజర్వాయర్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి రూ.43 కోట్లతో పూర్తి చేయబోతున్నాము. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోని ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రారంభించి వదిలేసిన ఓటీల నిర్మాణాల పనులను పూర్తి చేయిస్తున్నాం.నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసి కోనసీమగా మార్చుతాము.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది.కుల మతాలతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. అతి త్వరలోనే గంగాధర మండలంలో డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తాము.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...

**● ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన కార్యక్రమాలు ● ఉత్సాహంగా పండుగ వాతావరణంలో జరుపుకున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు**

**● రక్త దానం,అన్న దానం,పండ్ల పంపిణీ, -దేవాలయంలో,దర్గాలో,చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు**

**● అన్ని కార్యక్రమాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**









**కరీంనగర్,మే 30(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ఐటి,ఇండస్ట్రీస్ మరియు శాసనసభ వ్యవహారాలశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యక్రమాలు కొనసాగాయి.శాతవాహన యూనివర్సిటీ ముందు ఉదయం ఆరుగంటలకే వాకర్స్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అన్ని కార్యక్రమాలలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.మాతాశిశు ఆసుపత్రిలో శ్రవణ్ నాయక్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో దన్నాసింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కటింగ్ చేశారు.ఇందిరా చౌక్ వద్ద కొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఖారా?న గడ్డ వృద్ధాశ్రమంలో సుమన్ గ్యాస్ట్రో హాస్పిటల్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు, సివిల్ ఆసుపత్రిలో కిరణ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.కోర్టు చౌరస్తా వద్ద పోతారం సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.కరీముల్లాషా దర్గాలో ఏండి తాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు క సిఎస్ఐ చర్చిలో కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులంతా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో యువజన కాంగ్రెస్ నాయకులు ఫహాద్,తాళ్లపల్లి శ్రీకాంత్,గుర్రం వాసు ఆధ్వర్యంలో పది మంది యువకులు రక్తదానం చేశారు.నాఖా చౌరస్తాలో సయ్యద్ ఖమ్రొద్దిన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి,సమద్ నవాబ్,చర్ల పద్మ,కర్ర రాజశేఖర్,కాంరెడ్డి రాంరెడ్డి,స్వామిగౌడ్,కాశెట్టి శ్రీనివాస్,పెద్ద సంఖ్యలో అన్ని డివిజన్ల మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కటిన చర్యలు తప్పవు..

**● వ్యవసాయ అధికారి శ్రీనివాస్**



**పరకాల,మే 30(పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల నియోజకవర్గ పరిధిలోని పరకాల మరియు వివిధ మండలంలోని విత్తన దుకాణాలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశానుసారం నకిలీ విత్తనాల నిర్మూలనలో భాగంగా పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పరకాల పోలీసు మరియు వ్యవసాయశాఖ సంయుక్తంగా తనిఖీ నిర్వహించడం జరిగినది. విత్తన షాపుల తనిఖీలలో భాగంగా ఏసిపి సతీష్ బాబు ,సిఐ క్రాంతికుమార్ మరియు వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పాల్గొని తనిఖీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరకాల పట్టణ మరియు పరిసర గ్రామాల ఎరువుల దుకాణ యజమానులు విత్తన డీలర్లు ఎలాంటి నకిలీ విత్తనాలు గడువు దాటిన విత్తనాలని అమ్మినచో వారిపైన కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించడమైనది. ఎరువుల దుకాణం షాపు ఆవరణలో స్టాక్ బోర్డు ఏర్పాటుచేసి రైతులకు సమాచారం తెలిసే విధంగా విత్తనాల రేట్లు స్టాకును పొందుపరచాలని స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవాలని రైతుకు సక్రమంగా బిల్లులు ఇవ్వవలసిందిగా డీలర్లకు తెలపడంజరిగినది.వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించిన, అధిక ధరలకు విత్తనాలు అమ్మిన వారి పైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉచిత వైద్య సేవలు అభినందనీయం:

# ఎమ్మెల్యే చింతా ప్రభాకర్






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** సదాశివపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రవీంద్ర మోడల్ స్కూల్ లో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులతో కలసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇబ్బందులను గుర్తించి, తగిన సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు.మెగా హెల్త్ క్యాంపులో ఎలాంటి పరీక్షలు నిర్వహిస్తారని ఎమ్మెల్యే అడిగి తెలుసుకు న్నారు. సదాశివపేట పట్టణ ప్రజలు ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదాశివపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన అధ్యా హాస్పిటల్ ను నిర్వాహకులతో కలసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, విద్యాసాగర్ రెడ్డి, చింత సాయినాథ్, చీల మల్లన్న, డా. కిషోర్, ఇంద్రమోహన్ గౌడ్, మైనార్టీ నాయకులు అక్బర్, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అజాత శత్రువు "బెదరకోట"

**• ఎస్సై నుండి.. డీసీపీగా..**

**• నేడు ఉద్యోగ విరమణ**

**• 36 ఏళ్ళు పోలీసు శాఖలో.. వివిధ హెూదాల్లో.. • మచ్చలేని అధికారిగా పేరు తెచ్చుకున్న బెదరకోట జనార్ధన్**



**హనుమకొండ,మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పాత తాలూకాలోని సైదాపూర్ మండల కేంద్రానికి చెందిన, వరంగల్ పోలీసు కమిషనరేట్ లో క్రైమ్ డిసిపి గా పనిచేస్తున్న బెదరకోట జనార్ధన్ నేడు ఉద్యోగ విరమణ చేయనున్నారు. సైదాపూర్ మండల కేంద్రంలో రామస్వామి, రాములమ్మ దంపతులకు 1964 లో జన్మించిన జనార్ధన్ పదో తరగతి వరకు సైదాపూర్ లోనే చదువుకున్నారు. ఇంటర్మీడియట్ హుజరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ కరీంనగర్ ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాలలో పూర్తి చేశారు. అనంతరం టిటిసిని ఆదిలాబాద్ లో పూర్తి చేశారు. ఎస్సీ సంక్షేమ శాఖలో వార్డెన్ గా మూడేళ్ల పాటు పనిచేశారు. 1989లో ఎస్సైగా ఎంపికయ్యారు. అనంతపురంలో పోలీసు శిక్షణ పూర్తి చేసుకున్నారు. భూపాల్ పల్లి, బచ్చన్నపేట, స్టేషన్ ఘన్పూర్, తొర్రూరులలో ఎస్సైగా విధులు నిర్వహించారు. స్పెషల్ పార్టీ ఎస్సైగా సుబేదారి, మహబూబాబాద్, తాడ్వాయిలలో పనిచేశారు. 2003లో సీఐగా ప్రమోషన్ పొంది బయ్యారం, హసన్పర్తి, హనుమకొండ టౌన్ లలో పనిచేశారు. 2013లో డిఎస్పీగా పదోన్నతి పొంది స్పెషల్ బ్రాంచ్ లో, కాజీపేట ఏసీపీగా, టీఎస్ ఎన్పీడీసీఎల్ లో చీఫ్ విజిలెన్స్ అధికారిగా, అనంతరం ప్రమోషన్ పై డీసీపీగా వరంగల్ కమిషనరేట్ లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన ఐపీఎస్ అధికారులైన నలిన్ ప్రభాత్, గౌతమ్ సావంగ్, సౌమ్య మిశ్రా, సుదీప్ లకడాకియా, ఏపీ వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, సజ్జనర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అంబర్ కిషోర్ జ, రవీందర్, సన్ ప్రీత్ సింగ్ తదితర ఐపీఎస్ అధికారుల పర్యవేక్షణలో విధులు నిర్వహించారు. సీనియర్ ఐపీఎస్ అధికారులు కూడా జనార్ధన్ క్రమశిక్షణను, అలాగే చిత్తశుద్ధిని ఇప్పటికీ గుర్తుచేసి ప్రశంసిస్తుంటారు. పోలీసు శాఖలో జనార్ధన్ కు మంచి పేరు ఉంది. ఆయన అవినీతికి దూరంగా ఉన్నారని అందరూ చెబుతుంటారు. ఆయన సామాన్యుల నిరుపేదల సమస్యలపై వెంటనే స్పందించే వారిని వారికి న్యాయం చేసేందుకు కృషి చేశారని అందరూ చెబుతుంటారు. పోలీసు పాలనలో తనదైన మార్క్ చూపించారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించారు. ఎక్కడ పైరవీలకు తావు లేకుండా వ్యవహరించారు. నిరుపేద కుటుంబంలో జన్మించి.. ఉన్నత చదువులు చదివి.. పోలీసు శాఖలో ఎస్సైగా విధుల్లో చేరి.. నేడు డిసిపి గా ఉద్యోగ విరమణ చేస్తున్న జనార్ధన్ ను అందరూ అభినందిస్తున్నారు. ఆయన పోలీసు శాఖలో అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసిస్తున్నారు.

### నేడు ఉద్యోగ విరమణ సన్మాన సభ

వరంగల్ పోలీసు కమిషనరేట్ క్రైమ్ డిసిపి బెదరకోట జనార్ధన్ ఉద్యోగ విరమణ సన్మాన సమావేశం హనుమకొండలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్లో శనివారం సాయంత్రం జరగనుంది. ఈ సన్మాన సమావేశానికి వెళ్లేందుకు ఆయన బల్యమిత్రులు, అభిమానులు, పోలీసు అధికారులు సిబ్బంది సన్నద్ధం అవుతున్నారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే, ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొర్రూరు ప్రతినిధి,మే 30(పీసీడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాలకుర్తి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ను మంజూరు చేయడం గర్వకారణంగా, ప్రగతికి నిదర్శనంగా నిలిచింది ఈ సందర్భంగా, పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హైదరాబాద్లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు, నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విద్యా సదుపాయం స్థానిక విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అదనంగా, వారు సీఎం కి ఈ నిర్ణయం ద్వారా పాలకుర్తి ప్రాంతానికి వచ్చే విద్యా ప్రగతిని వివరించి, త్వరలోనే నిర్మాణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మద్దతు తెలిపిన ఎమ్మెల్యే కి మరియు పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి స్థానికులు అభినందనలు తెలియజేశారు.

## శాతవాహన యూనివర్సిటీలో చరిత్ర, టూరిజం విభాగం ఏర్పాటుకు వినతి..



**కరీంనగర్ టౌన్, మే 30(పిసిడబ్ల్యూ న్యూస్):** శాతవాహన యూనివర్సిటీలో చరిత్ర, టూరిజం విభాగం ఏర్పాటు చేయాలని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జాస్తి రవి కుమార్ కు చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ వినతిపత్రం అందజేశారు. అలాగే విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శాతవాహన వంశ మూలపురుషుడైన శాతవాహనుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోతరవేణి తిరుపతి, వ్యవస్థపాకులు సందవేణి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యం

**• పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**• మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇళ్ళ మంజూరు • నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ల మంజూరు • లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడి గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. చిన్న కంజర్ల గ్రామంలో 65 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, గ్రామీణ నీటిపారుల శాఖ డిఈ శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు సిగ్గు పడాలి

- తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థల దోపిడి
- పిల్లల్ని కనాలంటే భయపడుతున్నాను తల్లిదండ్రులు
- పిల్లల్ని కనడానికి ప్రైవేట్ హాస్పిటల్స్‌లో లక్షల ఖర్చు పెట్టాల్సి వస్తుంది
- నర్సరీ నుండి లక్షల రూపాయలు డొనేషన్ల, ఫీజుల రూపంలో కట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది
- పదో తరగతి పూర్తి కావాలంటే 10 లక్షల నుండి 30 లక్షల రూపాయలు ఖర్చవుతుంది
- ఇక ఇంటర్మీడియట్‌కు లక్ష నుండి 6 లక్షల రూపాయలు కట్టాలి
- ఇంజనీరింగ్ కాలేజీ డొనేషన్ 5 నుండి 15 లక్షల రూపాయలు.
- దోపిడీకి ఎగబడుతున్న విద్యాసంస్థలు
- తమాషా చూస్తున్న రాజకీయ నాయకులు రాజకీయ పార్టీలు
- తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒకప్పుడు విద్యార్థి సంఘాలు రాజకీయ పార్టీలు రాస్తారోకోలు విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చేవి కానీ ఇప్పుడున్న పార్టీలు విద్యా సంస్థల యాజమాన్యానికి అమ్ముడుపోయి ప్రజలను విద్యాసంస్థలు దోచుకుంటున్న నిమ్మకు నీరెత్తనట్లుగా ఉన్నాయి. చదవాలంటే డబ్బులు ఖర్చు చేయడం తప్ప మరో మార్గం లేదు. మెరిట్ విద్యార్థి కూడా డబ్బుతో విద్యనుకొనే పరిస్థితి దాపురించింది. ఇంకా పేదల బ్రతుకు మారేది ఎప్పుడు?? పేదరిక నిర్మూలన జరిగేదెప్పుడు?? విద్య వైద్యం ఎప్పుడు? పేద మధ్య తరగతి కుటుంబాల బాగుపడేది ఎప్పుడు. జరుగుతున్న అన్యాయాన్ని కనులు ఉండి చూడలేని గుడ్డి రాజకీయ నాయకులు రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష పార్టీలకు అవినీతి అనే చీడ పట్టటమే ముఖ్య కారణం విద్య వైద్య సంస్థల దోపిడిని అరికట్టే దమ్మున్న రాజకీయ నాయకుడు కావాలి దమ్మున్న రాజకీయ పార్టీ కావాలి నపుంసక రాజకీయాలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నవి దృతరాష్ట్రుడు పాలిస్తుంటే ప్రతిపక్షాలు పార్టీలు దుష్ట చతుష్టయంలా వ్యవహరిస్తున్నాయి. విద్యా వైద్య సంస్థల దోపిడిని అరికట్టనంతవరకు పేదరిక నిర్మూలన జరగదు. ఏదో ఒక రోజు విసుగు చెందిన ప్రజలు ఈ రాజకీయ పార్టీల పైన తిరుగుబాటు చేయక తప్పదు. విద్యా వైద్యం ఉచితం అయ్యే రోజు కోసం ప్రజలు ఎదురుచూస్తూ ఉంటారు.

## పటాన్ చెరువులోని పలు కాలనీలలో అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**• పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం, కార్పొరేటర్ మెట్టు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధిలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు జి హెచ్ ఎమ్ సి నిధులు కోటీ ఇరవై లక్షల రూపాయలతో 300mm డయామీటర్ పైపులతో అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులకు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధి పనులలో బాగంగా చైతన్య నగర్ కాలనీ, శ్రీ రామ్ నగర్ కాలనీ, శిశు మందిర్ కాలనీలలో జి హెచ్ ఎమ్ సి నిధులు కోటీ ఇరవై లక్షల రూపాయలతో 300mm డయామీటర్ పైపులతో అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులను మొదలు పెట్టడం జరిగిందని అన్నారు. డి జి ఎమ్ శివ కృష్ణ , ఎ ఈ అరుణ్ ,పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు,స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## దళిత అభివృద్ధికి వ్యతిరేకులైన రాష్ట్ర ముఖ్యమంత్రి, గురుకుల కార్యదర్శి చూస్తున్నారా...

**- మా బహుజన బిడ్డ ప్రతాపం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** దక్షిణ కొరియాలో జరుగుతున్న 26వ ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్షిప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి స్వర్ణ పథకాన్ని కైవసం చేసుకొని భారత–తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన బహుజన పులి బిడ్డ అగసర నందినికి హృదయపూర్వక అభినం దనలు. దళిత అభివృద్ధికి వ్యతిరేకులైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి కనీసం ఇప్పుడైనా మీ గుండె కరుగుతుందని ఆశిస్తున్నాను. గతం లో ఏషియన్ గేమ్స్ లో పథకం సాధించినా తమరు ఈ బిడ్డను ఆదరించలేదు, బాక్సర్ నికత్ జరీన్, క్రికెటర్ సిరాజ్ కు ఇచ్చినట్టుగా ఈ పేద బిడ్డకు కూడా ఒక ఇంటి స్థలం, ఉద్యోగం, కోట్ల రూపాయల పారితోషికం ఇవ్వండి అని ఎన్నో సార్లు వేడుకున్నా సీయంగా మీరు కనికరించలేదు. కారణాలు మీకే తెలియాలి. విద్యార్థుల చేత టాయిలెట్లు కడిగించాలనుకునే దుష్ట అధికారులు మీ చుట్టూ మూగినంత కాలం మా పేద బిడ్డల శక్తి సామర్థ్యాలు మీకు తెలిసే అవకాశం లేదు. ఏదేమైనా, కనీసం ఈ సారైనా నందిని ని విమానాశ్రయం లో ఘనంగా స్వాగతించండి

# ఒకే సినిమాకు రెండు రాష్ట్రాలు అవార్డులు సరికాదు

**• జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్**



తెలంగాణ ప్రభుత్వం దాదాపు పదకొండేళ్ల తర్వాత నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎఫ్ డీసీ ఛైర్మన్ దిల్ రాజు, జ్యూరీ ఛైర్మన్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో విజేతలను నిర్ణయించారు. 2024లో వచ్చిన సినిమాల్లోని అన్ని కేటగిరీలకు అవార్డులను ప్రకటించగా.. తాజాగా2014 నుంచి 2023 వరకు వచ్చిన సినిమాలకు బెస్ట్ ఫిలిం అవార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఒకే సినిమాకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం మంచిది కాదన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే ఏడాది అవార్డులు ఇవ్వొద్దు. ఎందుకంటే ఒక రాష్ట్రం ఒక సినిమాకు అవార్డు ఇస్తే మరో రాష్ట్రం అదే కేటగిరీలో ఇంకో సినిమాకు అవార్డు ఇస్తే భిన్నాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఒక ఏడాది ఒక రాష్ట్రం ఇస్తే ఇంకో ఏడాది ఇంకో రాష్ట్రం అవార్డు ఇవ్వాలి. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు ముఖ్యమే. ఎవరు ఎక్కువ కాదు.. ఎవరు తక్కువ కాదు. కాబట్టి రెండు రాష్ట్రాలు ఈ విషయంలో అవగాహనకు రావాలని మురళీ మోహన్ అన్నారు.

# గత చిత్రాలకూ గద్దర్ అవార్డులు

**• 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల ఎంపిక**

తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ అవార్డులపై ప్రముఖ సినీనటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ వివరాలు వెల్లడించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చిత్రాల చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను వెల్లడించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు– సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు– తెలిపారు. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. 2014 సంవత్సరానికి ప్రథమ ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల, మూడో ఉత్తమ చిత్రం : అల్లుడు శీనునఉ ఎంపిక చేశారు. 2015లో ప్రథమ ఉత్తమ చిత్రం: రుద్రమదేవి,రెండో ఉత్తమ చిత్రం: కంచె,మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు, ఎంపికయ్యింది.




2016లో ప్రథమ ఉత్తమ చిత్రం: శతమానం భవతి,రెండో ఉత్తమ చిత్రం: పెళ్ళి చూపులు, మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్ ఎంపికయ్యాయి. 2017లో ప్రథమ ఉత్తమ చిత్రం: బాహుబలి 2,రెండో ఉత్తమ చిత్రం: ఫిదా,మూడో ఉత్తమ చిత్రం: ఘాజీ ఎంపికయ్యాయి. 2018లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహానటిరెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం, మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం ఎంపికయ్యాయి. 2019లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహర్షి, రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ, మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం ఎంపికయ్యాయి. 2020లో ప్రథమ ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫొటోమూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలొడీస్‌ను ఎంపిక చేశారు. 2021లో ప్రథమ ఉత్తమ చిత్రం: ఆర్ఆర్ఆర్, రెండో ఉత్తమ చిత్రం: అఖండ, మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెనలను ఎంపిక చేశారు. 2022లో ప్రథమ ఉత్తమ చిత్రం: సీతారామం, రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2,మూడో ఉత్తమ చిత్రం: మేజర్ఎంపికయ్యాయి. 2023లో ప్రథమ ఉత్తమ చిత్రం: బలగం ,రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్.,మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి ఎంపికయ్యాయి. ఆరు ప్రత్యేక అవార్డులివే..ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణపైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నంబీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్నాగిరెడ్డి – చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్

# తప్పుచేస్తే..క్షమాపణ కోరేవాడిని: కమలహాసన్




స్టార్ యాక్టర్ కమల్ హాసన్ ఇటీవల తన కొత్త సినిమా థగ్ లైఫ్ ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ భాష గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం కర్ణాటకలో రాజకీయ రంగు పులుముకుంది. కమల్ హాసన్ సినిమాను రాష్ట్రంలో బ్యాన్ చేస్తామని రాజకీయ పార్టీలు హెచ్చరించాయి.అయితే, తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి కమల్ హాసన్ నిరాకరించారు. తన వ్యాఖ్యలు తప్పు అని భావిస్తేనే క్షమాపణలు చెప్పేవాడిని సమర్థించుకున్నారు. 'నాకు గతంలో బెదిరింపులు వచ్చాయి. కానీ ప్రేమ ఎప్పుడూ గెలుస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ పట్ల నాకు ఉన్న ప్రేమ నిజం. ఒక ఎజెండా ఉన్నవారు మాత్రమే వేరే విధంగా అనుమానిస్తారని ఆయన అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, తాను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతానని చెప్పారు. మరికొన్ని రోజుల్లో డీఎంకే మద్దతుతో రాజ్యసభలో అడుగుపెట్టనున్న కమల్ హాసన్ ఈ వ్యాఖ్యలతో దుమారాన్ని రేపారు. భాషను అమితంగా ప్రేమించే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోఇది పెద్ద వివాదంగా మారింది. కన్నడ రక్షణ వేదిక అతడిపై కేసు నమోదు చేసింది. కర్ణాటకలో సినిమా బిజినెస్ కావాలి, అయినా కూడా కన్నడను అవమానిస్తారా..? అని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు. కన్నడ కన్నా తమిళం గొప్పదనే ప్రయత్నం చేస్తున్నాడని కమల్ హాసన్‌పై విరుచుకుపడుతున్నారు.



# బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు...

**- అదృష్టంగా భావిస్తున్నానన్న బాలయ్య**

తెలంగాణ ప్రభుత్వం పదకొండేళ్ల తర్వాత సినిమా అవార్డులను గద్దర్ పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా 2014 నుంచి 2023 వరకు ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. ఇందులోనే స్పెషల్ అవార్డులుగా ఆరు అవార్డులను ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు–న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు–న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు–న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.

# మీ హృదయాన్ని కదిలించేందుకు వస్తున్నాం

**• కన్నప్పపై ప్రమోషన్స్ పెంచిన మంచు విష్ణు**

మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణు (ఃశ–రష ÷ఎరష) ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఎక్స్ వేదికగా కౌంట్‌డౌన్ పోస్ట్ పెట్టారు. 28రోజులు మాత్రమే మిగిలిఉంది. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం' అని పోస్ట్ పెట్టారు. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో విష్ణు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే అమెరికాలో ప్రమోషన్ చేసిన ఆయన ఇప్పుడు ఇండియాలో వరుసగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూజెర్సీ, డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేశారు. ఈ సినిమాలో కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకు తీసుకెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో విష్ణు పోస్ట్‌కు నెటిజన్‌లు దీనిపై కామెంట్స్ పెడుతున్నారు. 'హార్డ్‌డ్రైవ్ దొరికిందా అన్నా ' అని అడుగుతున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.



# ముగ్గురు హీరోల భైరవం

**• తెలుగు నేటివిటీకి తగ్గట్లుగా మార్పు**




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం విశేషం. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. కథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు– శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహిత) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిల్లై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ కథని తెలుగులో ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని తీర్చిదిద్దడంలో కొంతమేరకు సక్సెస్ అయ్యాడు. చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లెస్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముప్పై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం... ఇవన్నీ ఆకట్టు–కునేలా తీర్చిదిద్దారు. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండించడంలో తడబడింది. కథలోని ఆత్మని పట్టు–కోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు.

# తుడురుమ్..క్రైమ్ థ్రిల్లర్ మూవీ

**• మోహన్‌లాల్ నటనకు పరాకాష్ట**

ప్రేక్షకులకు ఆద్యంతం థ్రిల్ పంచే చిత్రాల్లో క్రైమ్ థ్రిల్లర్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. అలాంటివాటిలో తాజాసెన్సేషన్ 'తుడరుమ్'. కేవలం రూ.28 కోట్లతో నిర్మించిన ఈ మూవీ ఇప్పటివరకూ దాదాపు రూ.230 కోట్లకు పైగా వసూలుచేసింది. తాజాగా జియో హాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. షణ్ముగం అలియాస్ బెంజ్ (మోహన్‌లాల్) ట్యాక్సీ డ్రైవర్. భార్య లలిత (శోభ), ఇద్దరు పిల్లలతో ఆనందంగా జీవిస్తుంటాడు. గంజాయి కేసులో షణ్ముగం కారును పోలీసులు సీజ్ చేస్తారు. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా కారు ఇచ్చేందుకు ఎస్ఐ బెన్నీ (బిను పప్పు) అస్సలు ఒప్పుకోడు. అయితే, సీఐ జార్జ్ (ప్రకాశ్ ) మాత్రం బెంజ్ అడగ్గానే కారు తాళాలు ఇచ్చేస్తాడు. అయితే, తమని అడవిలో జరిగే ఓ జాతరకు తీసుకెళ్లమని అడుగుతాడు. అక్కడికి వెళ్లాక బెంజ్‌కు ఓ ఊహించని పరిస్థితి ఎదురవుతుంది. ఎలాగో దానినుంచి బయటపడి ఇంటికి తిరిగొచ్చేసరికి



కొడుకు కనిపించకుండా పోతాడు. దీంతో షణ్ముగం పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు. కనపడకుండా పోయిన తన కుమారుడిని వెతికే క్రమంలో విస్తుపోయే విషయాలు బయటకొస్తాయి. అటు– పోలీసులను, ఇటు– బెంజ్‌ను విస్మయానికి గురిచేసిన విషయాలేంటి? అసలు బెంజ్ కుమారుడు ఏమయ్యాడు? అన్నది తెరపై చూడాల్సిందే! మలయాళ చిత్ర పరిశ్రమ ప్రయోగాలకు పెట్టింది పేరు. అగ్ర కథానాయకుడు నటిస్తే ఒకలా.. కొత్త హీరో నటిస్తే మరోలా లెక్కలు వేసుకుని తీసే సినిమాలు తక్కువ. ఇందుకు 65ఏళ్ల మోహన్‌లాల్ మినహాయింపు ఏమీ కాదు. ఒకసారి ఎలివేషన్స్‌తో కూడిన'ఎల్2: ఎంపురాన్'లో మాస్ హీరోగా కనిపిస్తే, ఆ వెంటనే 'తుడరుమ్'లాంటి ఇద్దరు పిల్లలున్న కథలోనూ ఒదిగిపోయి ప్రేక్షకులకు థ్రిల్ పంచుతారు. దర్శకుడు తరుణ్ మూర్తి ఎంచుకున్న ఈ కథ రొటీన్ క్రైమ్ థ్రిల్లరే అయినా, చివరివరకూ ప్రేక్షకుడికి ఉత్కంఠ పంచడంలో విజయం సాధించారు. అదే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకునేలా చేసింది. ఆరంభ సన్నివేశాల్లోనే ట్యాక్సీ డ్రైవర్‌గా బెంజ్ జీవితం, అతడి కుటుంబం, స్నేహితులు ఇలా ప్రతి పాత్రను పరిచయం చేసుకుంటూ వెళ్లారు. అయితే, అదేంటి? వాళ్ల బెంజ్‌ను ఎందుకు పావుగా వాడుకుంటున్నారన్న విషయాలను మాత్రం చాలా తెలివిగా, ఆద్యంతం అలరించేలా ఆ సన్నివేశాలను తీర్చిదిద్దాడు దర్శకుడు. తన కుమారుడు కనిపించ కుండా పోవడానికి పోలీసులే కారణమని తెలుసుకున్న తర్వాత కథ మొత్తం ఒకవైపు థ్రిల్ పంచుతూనే మరోవైపు యాక్షన్ మోడ్‌లోకి మారిపోతుంది. ద్వితీయార్ధంలో కథకు సంబంధించి ఒక్కొక్కటిగా చిక్కుముడిని విప్పుకొంటూ తెరపై ఆవిష్కరించిన విధానం మెప్పిస్తుంది. కనిపించకుండా పోయిన కొడుకు కోసం ఓ తండ్రి పడే ఆవేదనను, పోలీసులపై తన ఆవేశాన్ని చాలా సన్నివేశాల్లో కంటితోనే పలికించారు.